జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

శనివారం, ఫిబ్రవరి 24, 2024 పేజీలు 08




## ముంపు గ్రామాల
# ఆర్థిక అభివృద్ధే లక్ష్యం

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**మత్స్యకారులకు కేజ్ కల్చర్**
**చేపల పెంపకంపై అవగాహన**
**అనుపురంలో కుట్టు శిక్షణ, మిల్లెట్ ఫుడ్ తయారీ ప్రారంభం**

వేములవాడ, ఫిబ్రవరి 23, (ప్రజాజ్యోతి): ముంపు గ్రామాల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. మిడ్ మానేరు ముంపు గ్రామాల మత్స్యకారులకు కేజ్ కల్చర్ లో భాగంగా రాహు, బొచ్చె, బంగారు తీగ తదితర చేప పిల్లల పెంపకంపై అవగాహన సదస్సును వేములవాడ అర్బన్ మండలం రుద్రవరంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. అలాగే అనుపురంలోని శాలివాహన సంఘ భవనంలో మొదటి విడుత అనుపురం, రుద్రవరం, కోడుముంజ, చింటల్ ఠాణ గ్రామాల్లో డీఆర్డీఏ సౌజన్యంతో (ఎస్హెచ్జి) మహిళలకు టైలరింగ్ లోని వివిధ మోడల్ లలో అధునాతన ఫ్యాషన్ డిజైనింగ్, మిల్లెట్స్ ఆధారిత ఆహార ఉత్పత్తుల తయారీపై శిక్షణ తరగతులు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి విప్ ఆది శ్రీనివాస్, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి హాజరై ప్రారంభించారు. అనంతరం విప్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ అధికారులు మత్స్యకారులకు కేజ్ కల్చర్ చేపల పెంపకంపై వీడియో ద్వారా వివరించారు. ఈ యూనిట్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ఉందని తెలిపారు. తక్కువ స్థలంలో తక్కువ పెట్టుబడి తో అధిక లాభాన్ని పొందడమే దీని లక్ష్యమని స్పష్టం

మిగతా 2లో..

## ప్రభుత్వ పథకాల అమలులో
# అలసత్వం ఉండకూడదు

### జగిత్యాల లెక్టర్ షేక్ యాస్మీన్ బాషా

జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) : ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ బాషా అన్నారు. సెప్టెంబర్ నుండి డిసెంబర్ మాసాల వరకు కు సంబంధించిన త్రైమాసిక సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అర్హులైన లబ్ధిదారులకు రుణ సదుపాయం తక్షణమే అందించాలని ఆదేశించారు. జిల్లాలోని బ్యాంకు రుణ లక్ష్యాలు డిసెంబర్ 31 నాటికి సంబంధించిన పలు అంశాలపై కలెక్టర్ శుక్రవారం సంబంధిత బ్యాంకు అధికారులు, సంబంధిత ఏజెన్సీ సంస్థలతో డిసిసి, డీఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో చర్చించిన అంశాల పట్ల బ్యాంకర్లు అధికారులు తీసుకున్న చర్యలను సమీక్షించారు. జిల్లాలో సెప్టెంబర్ నుండి డిసెంబర్ మాసాల త్రైమాసికంలో వ్యవసాయ రుణాలకు సంబంధించి రూ. 1400 కోట్లు, వ్యవసాయ టర్మ్ రుణాలు రూ. 578 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. అలాగే వీధి వ్యాపారులకు సంబంధించి రెండవ విడతలో 5683 మందికి రుణాలు మంజూరు చేసామని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా రుణాల కింద రూ.330 కోట్లు, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద 192 మందికి మంజూరు చేశామని తెలిపారు. పీఎంఎఫ్ఎంఈ కింద ఇప్పటికే 252 యూనిట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆశించినంత పురోగతి సాధించని బ్యాంకులతో నిరంతరం సమీక్ష నిర్వహిస్తూ అన్ని రకాల పథకాలు అమలయ్యేలా చూడాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో ఉన్న స్వశక్తి సంఘాలకు 586 కోట్లు, పట్టణ ప్రాంత సంఘాలకు రూ. 54.57 కోట్లు అందించామని తెలిపారు. సమావేశాలకు

మిగతా 2లో..



## నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన
# వన దేవతలే తెలంగాణకి స్ఫూర్తి

- జూపాక,వీణవంక సమ్మక్క సారలమ్మ జాతరలను దర్శించిన మంత్రి పొన్నం
- నిలువెత్తు బంగారం మొక్కలు చెల్లింపు
- ప్రజల భాగస్వామ్యంతో పరిపాలన కొనసాగిస్తున్నాం
- బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



2లో..



## పాఠశాల విధులను
# పకడ్బందీగా నిర్వహించాలి

2లో..

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రతి 15 రోజులకు ఒకసారి పాఠశాలను తనిఖీ చేయాలని తహసిల్దార్ కు ఆదేశం
- 10వ తరగతి పరీక్షల ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి
- జూలపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



### ప్రభుత్వ పథకాల అమలులో
## అలసత్వం ఉండకూడదు

మొదటిపేజీ తరువాయి..
హాజరయ్యే సమయాలలో బ్యాంకర్లు పూర్తి సమాచారంతో హాజరు కావాలని అన్నారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ దివాకర మాట్లాడుతూ సరైన తాజా వివరాలు లేకుండా బ్యాంకు అధికారులైనా, ప్రభుత్వ శాఖల అధికారులైనా సమీక్ష సమావేశానికి రావొద్దని మందలించారు. జిల్లాలో ప్రైవేటు బ్యాంకులు కొన్ని స్కీంలలో ఆశించిన స్థాయిలో ప్రగతి లేదని అదనపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ పొన్న వెంకటరెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిజినల్ డిప్యూటీ హెడ్ ఆర్బీఐ ఎల్డీఓ సాయితేజ రెడ్డి, నాబార్డ్ డిడిఎం మనోహర్ రెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజినల్ హెడ్ రాం ప్రసాద్, డిఆర్డీఓ సంపత్ రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ లక్ష్మీనారాయణ, జిల్లా అధికారులు సాయిబాబా, ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్ తో పాటు వివిధ బ్యాంకుల ఉన్నత అధికారులు, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులతో పాటు మండల వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### కుటుంబ సమేతంగా సమ్మక్క సారలమ్మ దర్శించుకున్న యూప్ టీవీ అధినేత పాడి ఉదయ నందన్ రెడ్డి

వీణవంక (ప్రజాజ్యోతి ఫిబ్రవరి 23) వీణవంక మండల కేంద్రంలో జరుగుతున్న సమ్మక్క- సారలమ్మ జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగగా, జాతర ధర్మకర్తలు పాడి రామ క్రిష్ణారెడ్డి సతీమణి సుకన్య దేవి,యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి సతీమణి పాడి శిరీష రెడ్డి, వారి మాతృమూర్తి పాడి లీలావతి తో పాటు,కుటుంబ సమేతంగా, సమ్మక్క- సారలమ్మలకు ఎత్తు బంగారాన్ని సమర్పిస్తూ, గిరిజన కోయ పూజారులతో ప్రత్యేక పూజలు చేస్తూ, అమ్మవార్లకు టెంకాయలు కొడుతూ, ముడుపులు కడుతూ, వనదేవతల మొక్కులు చెల్లించుకుని, బయటి ద్వారం వద్ద కోరిన కోరికలు తీర్చే మొక్కు అయినా ఎదురుగా కోళ్లను ఎగరవేశారు.అనంతరం వారు మాట్లాడుతూ... సకల అష్ట ఐశ్వర్యాలు ఇచ్చే సమ్మక్క- సారలమ్మల ఆశీర్వాదంతో మా కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గత 60 ఏళ్లుగా వీణవంకలో జాతర నిర్వహణ జరుగుతుందని, వీణవంక గ్రామంలోని ప్రజలందరూ ఎల్లప్పుడూ సుఖ శాంతులతో, రైతన్నలు సుభిక్షంగా , అష్టైశ్వర్యాలతో తుల తూగాలని, అమ్మవార్ల ఆశీర్వాదంతో గ్రామంలోని ప్రజలందరూ ఆనంద ఉత్సాహాలతో , సిరి సంపదలతో తులతూగాలని వనదేవతలు ప్రార్థించామన్నారు. వీణవంకలో మా తాత పాడి సుధాకర్ రెడ్డి హయాం నుండి ప్రారంభమైందని,ఈ సంవత్సరం పాడి రామకృష్ణారెడ్డి, పాడి రాజిరెడ్డి, పాడి ఉదయ్ రెడ్డి ఆధ్వర్యంలో జాతర నిర్వహణ జరుగుతుందని, గత 60 ఏళ్లుగా జరుగుతున్న జాతర నిర్వహణకు మా కుటుంబానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని, అలాగే మీ అందరికీ ఎల్లప్పుడూ సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదం తోడుగా ఉంటుందన్నారు.ఈ దర్శన కార్యక్రమంలో యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి వెంట, వేద బ్రాహ్మణులు గూడ జగదీశ్వర శర్మ, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్, మాజీ సర్పంచ్ ఐలయ్య,అమృత ప్రభాకర్, సమ్మిండ్ల బాబురావు, సమ్మిండ్ల ప్రకాష్ , జోజుల ప్రహ్లాద రావు, గంగాడి రాజిరెడ్డి, మాదాసు సునీల్, నారాయణ, శ్రీధర్, మల్లయ్య,లోకేష్, వంశీ,రాజు,అఖిల్,శ్రీకాంత్, కుమారస్వామి, రాజశేఖర్, కుమారస్వామి, ఎల్లయ్య , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ముంపు గ్రామాల ఆర్థిక అభివృద్ధే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..
చేశారు. అనంతరం మత్స్యకారులకు కేజ్ కల్చర్ పై అవగాహన కల్పించి, దరఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ముంపు గ్రామాల ప్రజల ఆర్థిక అభివృద్ధికి కేజ్ కల్చర్ చేపల పెంపకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో చేపల పెంపకంతో లాభాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ముంపు గ్రామాల సమస్యలు త్వరలో పరిష్కరించుకుందామని పేర్కొన్నారు. ప్రజలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అర్హులందరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మధ్య మానేరు ప్రాజెక్ట్ పరిధిలో మొత్తం 1600 మత్స్యకారుల కుటుంబాలు రిజిస్టర్ అయి ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం మొత్తం 1100 కుటుంబాలకు ఉపాధి కల్పించేందుకు అవకాశం ఉందని విప్ వెల్లడించారు. జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ- రాఘవరెడ్డి మాట్లాడారు. పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్థికంగా రాణించాలని ఆకాంక్షించారు. ఆనంతరం కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ చేపల పెంపకం ముంపు గ్రామాల మత్స్యకారులకు సువర్ణ అవకాశమని తెలిపారు. యూనిట్ మొత్తం విలువ రూ. 3 లక్షలని, దానిలో పురుషులకు 40 శాతం,





మహిళలకు 60 శాతం సబ్సిడీ ఉందని వెల్లడించారు. గ్రామంలోనే నోడల్ బ్యాంక్ ఆధ్వర్యంలో రేపటి నుంచి శిబిరం ఏర్పాటు చేస్తామని, అవగాహన కల్పించి దరఖాస్తులు స్వీకరిస్తామని వివరించారు. చేపల పెంపకం పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా టూర్ ప్రోగ్రాం ఏర్పాటు చేస్తామని తెలిపారు. అర్హులందరూ వినియోగించుకోవాలని సూచించారు. మహిళలకు స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్, మిల్లెట్ ఆధారిత ఆహార పదార్థాల తయారీ పై 15 రోజులు శిక్షణ ఇస్తారని, ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల దాకా తర్ఫీదు ఉంటుందని వివరించారు. మహిళలకు ఉదయం టిఫిన్, భోజనం, స్నాక్స్ ఉన్నాయని తెలిపారు. శిక్షణ కాలంలో రోజు రూ. 50 ఇస్తారన్నారు. మహిళలు శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. స్కూల్ యూనిఫామ్ లు కూడా వీరి ద్వారా కుట్టించే విధంగా చర్యలు చేపడతామని విప్ తెలిపారు. పేపర్ బ్యాగులు కుట్టిస్తే వేములవాడ ఆలయం, అలాగే పట్టణంలోని దుకాణాల్లో తీసుకునేలా ప్రయత్నం చేస్తామని భరోసా ఇచ్చారు. అనుపురం లో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పూజారి గౌతమి ప్రారంభించారు, మహిళలు శిక్షణ కాలంలో నేర్పించే అంశాలపై దృష్టి సారించాలని కోరారు. మీరందరూ చాలా మందికి ఆదర్శ ప్రాయంగా నిలువాల న్నారు. కార్యక్రమ్మాల్లో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఆర్డీఓ శేషాద్రి, నాబార్డ్ ఏజీఎం మోహన్ రెడ్డి, జిల్లా మత్స్య శాఖా అధికారి శివప్రసాద్, ఎంపీపీ బూర వజ్రమ్మ, జడ్పీటీసీ మ్యాకల రవి తదితరులు ఉన్నారు.

# నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన వన దేవతలే తెలంగాణకి స్ఫూర్తి



జమ్మికుంట, ఫిబ్రవరి23( ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన కొనసాగుతుందని, నిరంకుషత్వానికి వ్యతిరేకంగా పోరాడిన సమ్మక్కల స్ఫూర్తితోనే నిరంకుశ పాలనను అంతం చేశామని బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు.శుక్రవారం నియోజకవర్గంలోని వీణవంక, జూపాక సమ్మక్క సారలమ్మ దేవాలయాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వోడితల ప్రణవ్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సమ్మక్క సారలమ్మ జాతరకు విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కి,నియోజకవర్గ ఇంచార్జీ వోడితల ప్రణవ్ కి గజమాలతో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు.. అనంతరం సమ్మక్క సారలమ్మలకి నిలువెత్తు బంగారాన్ని తులాభారం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సమ్మక్క సారలమ్మ ఆశీస్సులు, ప్రజల భాగస్వామ్యంతో తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నామని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వాన్ని కూల్చి వేస్తామని, కూలి పోతుందని మాట్లాడే వారు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. వంద రోజుల పరిపాలన కూడా పూర్తి కానీ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శించే ముందు గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు ఏ మేరకు నెరవేర్చరో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దళిత ముఖ్యమంత్రి నుండి మొదలుకొని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వరకు ఏ ఒక్క హామీని నెరవేర్చలేకపోయిందని అన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3016 అందజేస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదని అన్నారు. సమ్మక్క-సారలమ్మ ల ఆశీస్సులతో, ప్రజల భాగస్వామ్యంతో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సమ్మక్క -సారక్క చైర్మన్లు, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు. సేవ ద్వారా వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లో ఉంచవద్దని ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ నమోదుపై ఆరా తీశారు. వివిధ ప్రభుత్వశాఖల వద్ద ఉన్న భూముల వివరాలు పక్కాగా, సర్వే నెంబర్లతో సహా ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఖీమ్యానాయాక్, పూజారి గౌతమి, సిరిసిల్ల ఆర్డీఓ ఆనంద్ కుమార్, డీఈఓ రమేష్ కుమార్, టెక్స్ టైల్స్ ఏడీ సాగర్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, తహసీల్దార్లు తదితరులు ఉన్నారు.

# పాఠశాల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 23: భావితరాలను ప్రభావితం చేసే పాఠశాలలో అధికారులు, సిబ్బంది విధులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జూలపల్లి మండల కేంద్రంలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, కోడిగుడ్డు వివరాలు తెలుసుకున్న కలెక్టర్ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని, మెనూ ప్రకారం తప్పనిసరిగా ప్రతి విద్యార్థికి కోడిగుడ్డు అందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులు రెగ్యులర్ గా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేసిన కలెక్టర్, ముందస్తు సమాచారం లేకుండా ఉపాధ్యాయులు సెలవులు తీసుకోవద్దని, పాఠశాల విధులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఉన్న పాఠశాల పనితీరును తహసీల్దార్ నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి పాఠశాలను సందర్శించి విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు, పాఠశాలలో విద్యాబోధన, విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత, తదితర అంశాలను పర్యవేక్షించాలని కలెక్టర్ తహసిల్దారును ఆదేశించారు. అనంతరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని, అనవసర ఒత్తిడికి గురి కావద్దని, ఉపాధ్యాయులు అందించిన ముఖ్య పాఠ్యాంశాలను రెండు మూడుసార్లు చదివి పునరావృతం చేసుకుని పరీక్షకు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. పరీక్షలు విషయంలో ఏ సబ్జెక్టులోనైనా భయం కలిగితే, సదరు విద్యార్థికి ఆ సబ్జెక్టు పై మరింత పట్టు వచ్చే విధంగా ప్రత్యేక శ్రద్ధతో ఉపాధ్యాయులు శిక్షణ అందిస్తారని, విద్యార్థులు తమకు ఉన్న ప్రతి



సందేహాన్ని నిరభ్యంతరంగా ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు తమకు అందుబాటులో ఉన్న వనరులను పూర్తిస్థాయిలో వినియోగించు కొని 10వ తరగతి పరీక్షల్లో మంచిఫలితాలు సాధించాలని, జిల్లాలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పదవ తరగతి విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జూలపల్లి తహసిల్దార్ బషీరొద్దిన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల టౌన్ సీఐ నటేష్ సస్పెండ్



జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి): జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ నటేష్ సస్పెండ్ అయ్యారు. అవినీతి క్రైమ్ బర్కింగ్ ఆరోపణల నేపథ్యంలో సీఐ నటేష్ ను సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ 1 ఐజీ కార్యాలయం ఉత్తర్వులను వెలువరించింది. అయితే ఇటీవల జరిగిన పోలీస్ అధికారుల బదిలీల్లో మొదట నటేష్ ను ట్రాన్స్ఫర్ చేస్తున్నట్లు ఐజి కార్యాలయం నుంచి ఆర్డర్స్ వచ్చిన కొద్ది రోజుల్లోనే ఆయన ట్రాన్స్ఫర్ ను నిలిపివేస్తూ మళ్ళీ ఉత్తర్వులు వెలువడ్డాయి. తాజాగా సీఐ నటేష్ సస్పెన్షన్ పోలీస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

### కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులర్ కి
## ప్రభుత్వం కట్టుబడి ఉంది

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**టీసీఆర్పీఏ డైరీ ఆవిష్కరించిన 'ఆది' శ్రీనివాస్**



వేములవాడ, ఫిబ్రవరి 23, (విజన్ ఆంధ్ర): టీసీఆర్పీఏ డైరీ-2024ని శుక్రవారం వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తన క్యాంపు ఆఫీసులో ఆవిష్కరించారు. కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులర్ కి ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి, పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిసిఆర్పిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు బాలసాని ఎల్లేష్, ప్రధాన కార్యదర్శి గుడిసె సంతోషి, కోశాధికారి ఎలగందుల నగేష్ కార్యవర్గ సభ్యులు చైతన్య, రాజు, రఘు తదితరులు పాల్గొన్నారు.

### క్ష్మీ నరసింహ స్వామి ఆలయ 29వ వార్షికోత్సవ
## వేడుకలకు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలి



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి) : పట్టణంలోని బోయవాడ లక్ష్మీనరసింహస్వామి ఆలయ 29 వ వార్షికోత్సవ వేడుకలకు పట్టణ ప్రజలు భారీ ఎత్తున పాల్గొని స్వామివారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని శుక్రవారం ఆలయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 24 నుండి 27 వరకు స్వామివారి కల్యాణ బ్రహ్మోత్సవాలు జరుగుతాయని వారి పేర్కొన్నారు. ఈ మూడు రోజుల పాటు జరిగే స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

### మున్సిపల్ కమిషనర్ ను
### ఘనంగా సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో నూతనంగా మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ మోహన్ ను శుక్రవారం యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పల్లూరి వెంకట్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు షేక్ మహమూద్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

### నియోజకవర్గంలో సమ్మక్క సారలమ్మలను
# దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్



**ఘన స్వాగతం పలికిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తిప్పారపు సంపత్**
**పరాయి పాలన నుండి విముక్తి పొందిన రోజు వనదేవతల అనుగ్రహంతో తెలంగాణ రాష్ట్రం**
**రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్**

సైదాపూర్, ఫిబ్రవరి22( ప్రజా జ్యోతి): హుస్నాబాద్ నియోజకవర్గంలోని వెన్నంపల్లి లో కొలువుదీరిన సమ్మక్క, సారలమ్మ దేవతలను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం రోజున దర్శించుకుని,సైదాపూర్ మండల కేంద్రం లో సమ్మక్క సారక్క దేవతల దేవతలను దర్శించుకున్నారు... సమ్మక్క సారలమ్మల దర్శనానికి విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ ని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తిప్పారపు సంపత్ శాలువతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు..అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..వనదేవతల అనుగ్రహంతో నాడు పరాయి పాలన నుంచి విముక్తి లభించి తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు..చిలుకల గుట్ట నుండి సమ్మక్క తల్లిని గద్దెల మీదకి తీసుకొస్తున్న సమయంలోనే పార్లమెంటులో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టారని పాత రోజులు గుర్తు చేశారు.సమ్మక్క సారలమ్మ దేవతల ఆశీర్వాదంతో ఎన్నో సంవత్సరాల కల నెరవేరిందని అన్నారు.జాతరకు వచ్చే భక్తుల కోసం ప్రత్యేకంగా బస్సులు అందుబాటులో ఉంచుతామన్నారు. తెలంగాణలోని మహిళలకు ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచిత ప్రయాణం చేయొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంత సుధాకర్ మాజీ జెడ్పిటిసి గుండారపు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు న్యాదండ్ల రాజు కుమార్ మిట్టపల్లి కిష్టయ్య మండల వివిధ శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# యువరైతు శోభ కరణ్ సింగ్ ది ప్రభుత్వ హత్యే

**రైతును కాల్చి చంపడం దారుణమైన చర్య**
**బూడిద గణేష్ సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు**



మంథని ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి) కేంద్ర కేంద్ర ప్రభుత్వం, హర్యాన ప్రభుత్వాలు యువరైతు శోభ కరణ్ సింగ్ ను పంజాబ్ సరిహద్దుల్లో పోలీసులు అతికిరాతకంగా కాల్చి చంపడాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు బ్లాక్ డే పాటించాలని ఇచ్చిన పిలుపులో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో మంథనిలో శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై గత కొంతకాలంగా పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో రైతులు శాంతియుతంగా ఆందోళన పోరాటాలు చేస్తున్నారన్నారు. ఈనెల 21న పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో యువరైతు శోభకరన్ సింగ్ ను అక్కడి పోలీసులు కాల్చి చంపారని ఈ సంఘటనను రైతు కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని అన్నారు. హర్యానా రాష్ట్ర ముఖ్యమంత్రి, హోంమంతులపై హత్య కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడి రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, మేధావులు, రైతులు, యువకులు ఈ సంఘటనను ఖండించాలని కోరారు. అమరుడైన శోభ కరణ్ సింగ్ స్ఫూర్తితో బిజెపి విధానాలపై పోరాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చిప్పకుర్తి చందు, మల్లేష్, అగ్గిమల్ల సతీష్, దామర సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలను చింపివేయడం హేయమైన చర్య

**కవ్వింపు చర్యలకు పాల్పడితే..**
**కేసులు పెట్టాల్సి ఉంటుంది.**
**కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాతకాల అనిల్**



జమ్మికుంట, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి ): ఆదివాసి అడవి బిడ్డలైన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలను రాత్రి సమయంలో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు చింపడం హేయమైన చర్యని జమ్మికుంట మున్సిపల్ 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాతకాల అనిల్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్ జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు సంబంధించిన ఫ్లెక్సీలు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ పరిధిలోని కేశవాపురం రోడ్డులో ఏర్పాటు చేసుకోగా గురువారం రాత్రి 8 గంటలకు తర్వాత కొంతమంది వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులను రెచ్చగొట్టడానికి కవ్వింపు చర్యలకు పాల్పడుతూ ఫ్లెక్సీలు చింపడం జరిగిందని పాతకాల అనిల్ తెలిపారు. మా మంచితనాన్ని చేతగానితనం అనుకుంటే సరైన సమయంలో సరైన రీతిలో బదులు తీర్చుకుంటామని ఈ ప్రాంతంలో ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా ఎవరు ఫ్లెక్సీలను చింపినారో గుర్తించి మా నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు వారిపై కేసులు నమోదు చేస్తామని అనిల్ ఈ సందర్భంగా తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడితే సహించేది లేదని ఆయన అన్నారు.

### అభివృద్ధి పనులను పరిశీలించిన
## కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి మండలంలోని కోనరావుపేట, రాజేశ్వర్ రావు పేట గ్రామల్లో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాఢీ కృష్ణారావు స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలతో కలిసి శుక్రవారం పరిశీలించారు. గ్రామ అభివృద్ధికి నియోజకవర్గ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర మంత్రులతో మాట్లాడి సంబంధిత శాఖల ద్వారా మరిన్ని నిధులు నియోజకవర్గానికి మంజూరీ చేయించను న్నట్లు జువ్వాడి కృష్ణారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు నాయకులు నిధులు మంజూరు కు కృషి చేసిన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, కృష్ణారావు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి, లక్ష్మణ్, రాహుల్, జగన్, జీవన్, సాయిరెడ్డి, రవి, భూమేష్, గంగరెడ్డి, పరందాం, స్వామి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

### కుంగ్ ఫు, కరాటే విద్యార్థులకు
## ప్రభుత్వ విప్ 'ఆది' అభినందన



వేములవాడ, ఫిబ్రవరి 23, (ప్రజాజ్యోతి): ఈ నెల 18వ తేదీన హైద్రాబాద్ కోట్ల విజయభాస్కర్ రెడ్డి యుసేఫ్ గూడ స్టేడియం నందు రుద్రమదేవి షాటకన్ డో సెల్ఫ్ డెఫిన్స్ అకాడమీ నిర్వహించిన 4వ నేషనల్ ఓపెన్ కరాటే, కుంగ్ ఫూ ఛాంపియన్ షిప్-2024 టోర్నమెంటులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అభినందించారు. అలాగే కౌన్సిలర్ బింగి మహేష్, మాస్టర్ శ్రీనివాస్, ప్రసాద్, సురేష్, విష్ణు, శ్రావణి, లాస్య, లత మాస్టర్స్ లు విద్యార్థులను అభినందించారు. బ్లాక్ బెల్ట్ విభాగంలో విగ్నేష్, అర్ణవ్ ప్రథమ స్థానం గోల్డ్ మెడల్, ప్రసన్య ద్వితీయ స్థానం సిల్వర్ మెడల్ ని, అలాగే పిట్టల లత తృతీయ స్థానం బ్రాండియా మెడల్ ని, కలర్ బెల్ట్స్ విభాగంలో మహితేజ్ సిధాంత్, శరత్ చంద్ర, మన్విత, సంజన, విశ్వతేజ, హిరణ్, సాయి చరణ్, గ్రేష్మిక, సాయి తేజ, శ్రీనిత్య , చైతన్య, జెసిక, రక్ష నిత్యానందిని, అశ్వీత, రిష్మిక, ఆగస్య, సాయి, రిత్విక్, రోషన్ హంసిని, రోషిని, అశ్రీత, మనశ్విని, సహస్ర లు ప్రథమ ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారు.



## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలిసిన నాయకులు

కథలాపూర్, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి): ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌ను శుక్రవారం కథలాపూర్ మండల బడుగు బలహీన వర్గాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మొలిగే సుదర్శన్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేష్, సతీష్ గౌడ్, జలంధర్, తిరుపతి గౌడ్, హరీష్ గౌడ్, రంజింత్, గంగాధర్, మోహన్, అంజయ్య, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

### రూ.100 కోట్ల నిధులు మంజూరు కావడం పై

## కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం

**ఎమ్మెల్యేకు అభినందనలు**



గోదావరిఖని, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు రూ.100 కోట్ల నిధులు మంజూరు కావడం పై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.తెలంగాణ పట్టణ ఆర్థిక వనరులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి కోర్పోరేషన్ లిమిటెడ్ ( టియు ఎస్ ఐడిసి) నుంచి నిధులు రావడంలో కీలక పాత్ర పోషించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ను ఆ పార్టీ నాయకులు అభినందించారు.శుక్రవారం గోదావరిఖని క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కు శాలువా కప్పి సత్కరించా రు. ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, సీనియర్ నాయకులు పాతిపెల్లి ఎల్లయ్య,మడిపల్లి మల్లేష్ ,కొప్పుల శంకర్, పార్టీ 27 డివిజన్ అధ్యక్షులు,ఎన్ ఎస్ యూ ఐ పట్టణ అధ్యక్షులు విజయ్, నాయకులు మలెం మధు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే లాస్య నందిత మృతిపై

## డాక్టర్ కవ్వంపల్లి దిగ్భ్రాంతి



కరీంనగర్, ఫిబ్రవరి 23, (ప్రజాజ్యోతి): కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత (37) రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడంపై కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మానకొండూరు నియోజకవర్గం శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తీవ్ర దిగ్భ్రాంతి చేశారు. ఈ మేరకు శుక్రవారం సంతాప ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మూడవ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కంటోన్మెంట్ సెగ్మెంట్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన లాస్య నందిత మూడు నెలలు గడవక ముందే దుర్మరణం చెందడం అత్యంత బాధాకరమని ఆయన పేర్కొన్నారు. పిన్న వయస్సులోనే రాజకీయ ఆరంగేట్రం చేసి వెనువెంటనే ఎమ్మెల్యేగా ఎన్నికైన లాస్య నందితకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, అయితే ఆమె ఆశలు, ఆశయాలు తీరక ముందే మృత్యు ఒడిలోకి చేరిపోవడం విధి వైచిత్రి అని ఆయన పేర్కొన్నారు. లాస్య మృతికి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నివాళులర్పిస్తూ ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

# ఖనిలో న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన

గోదావరిఖని, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) నరేంద్ర మోడీ ప్రభుత్వ పాశవిక దాడులపై సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ ఆగ్రహం వ్యక్తం చేసింది.శుక్రవారం గోదావరిఖని లేబర్ కోర్టు వద్ద పైలాన్ చౌరస్తాలో న్యూ డెమోక్రసీ నాయకులు నల్లజెండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కే .రాజన్న, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ పంజాబ్ హర్యానా సరిహద్దుల్లోని ఖనౌరీ వద్ద కనీస మద్దతు ధర(ఎం ఎస్ పి), ఇతర డిమాండ్ల పై శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్న రైతులపై రబ్బరు బుల్లెట్ కాల్పులు జరపడం సిగ్గుచేటని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం జరిపిన పోలీస్ కాలపుల్లో 23 ఏళ్ల శుభకరన్ సింగ్ అనే యువ రైతు మృతి చెందడం,దాదాపు 160 మంది రైతులు గాయ పడటం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఈ కు గాయాలు అయ్యాయని, నిరసనలు చేస్తున్న యువతను, రైతులను దేశ శత్రువులుగా మోదీ ప్రభుత్వం పరిగణించడం సరికాదన్నారు. కార్పొరేట్, ఎం ఎన్ సి, విదేశీ శక్తుల ప్రయోజనాల కోసం రైతులను దోపిడీ చేస్తుందని విమర్శించారు.కాల్పులకు ఆదేశించిన పోలీసు ఉన్నతాధికారిని వెంటనే అరెస్టు చేయాలని, అమరవీరుడు శుభకరన్ సింగ్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగావకాశం కల్పించి రూ. కోటి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సీ పీ ఐ (ఎం ఎల్) న్యూడెమో




క్రసీ జిల్లా నాయకులు ఈ నరేష్, ఏ. వెంకన్న, బి. అశోక్, చిలుక శంకర్,ఎం దుర్గయ్య,ఎన్ సీ బాబు, కే. ధర్మేందర్,రాజేశం, నర్సయ్య పాల్గొన్నారు.

# విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేయండి

**పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**

మంథని,ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) బీజేపీ మంథని పార్టీ ఆఫీస్ లో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ రావుల రాంనాథ్ విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ అనంతరం వారు మాట్లాడుతూ రేపు పెద్దపల్లి జిల్లా రామగుండం, మంథని నియోజకవర్గలలో ప్రారంభం మవుతున్న విజయసంకల్ప యాత్రను పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు, ఈ యాత్ర లో ముఖ్య అతిధులుగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటపల్లి వెంకటరమణ రెడ్డి, ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొంటారన్నారు. మన దేశం మరింత అభివృద్ధి



చెందాలంటే, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే, మరోసారి బీజేపీ ప్రభుత్వం రావాలని, ప్రధాని నరేంద్ర మోడీ మూడో సారి ప్రధానిగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. గల్లీలో ఏ ప్రభుత్వం ఉన్న ఢిల్లీలో మాత్రం బీజేపీ ప్రభుత్వం ఉండాలని ప్రతి ఒకరు కోరుకుంటున్నారన్నారు. సాధ్యం కాని హామీలు, జూటా మాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కాకముందే తీవ్ర వ్యతిరేకత ఉందని, బి ఆర్ స్ పార్టీ కి తెలంగాణలో ఇక ఏ మాత్రం ఆదరణ లేదని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 370 స్థానాలతో సంచలన విజయం సాధిస్తుందని అన్నారు.అసెంబ్లీ కన్వీనర్ మల్కామోహన్ రావు, జిల్లా అధికార ప్రతినిధి పోతారవేణి క్రాంతికుమార్, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ కొండాపాక సత్యప్రకాష్, సెన్సార్ బోర్డు మెంబెర్ బోగోజు శ్రీనివాస్, మంథని మండల అధ్యక్షులు వీరబోయిన రాజేందర్, పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి, బి ఎస్ ఏ నియోజకవర్గ ఇంచార్జ్ చిలువేరి సతీష్, మండల ఇంచార్జ్ మట్ట శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీధర్ బాబు కృషితోనే గ్రామాల అభివృద్ధి

**ఎంపీపీ కొండ శంకర్**

మంథని, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) మంథని మండలం చిల్లపల్లి గ్రామంలో శుక్రవారం సీసీ రోడ్డు నిర్మాణానికి మంథని ఎంపీపీ కొండ శంకర్ భూమి పూజ చేశారు. ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 20 లక్షలు మంజూరీ చేయించగా ఆరికేండ్ల శేఖర్ గౌడ్ ఇంటి నుండి బండారి రాములు ఇంటి వరకు రూ.5 లక్షల సిసి రోడ్డు నిర్మాణ పనులు ఎంపీపీ కొండా శంకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ఎజెండా అని అన్నారు.శ్రీధర్ బాబు కృషి వల్ల గ్రామాలన్నీ అభివృద్ధి చెందుతాయనీ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రభుత్వమని అన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గుమ్మడి సత్యవతి రాజయ్య, పూదరి లక్ష్మీ లచ్చయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు ఆరె సతీష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉడుత పోచం, వేల్పుల రాజయ్య, ఆరె బీరయ్య, గుమ్మడి రాజయ్య, ఆరె పర్వతాలు, బండారు రాములు, ఆరె కుమార్, ఆరె సాయికుమార్, పేల్పుల నరేష్, కొంగండి సతీష్, కొంగండి మోహన్, కాలి కిషోర్, శేఖర్ గౌడ్, ఉమ్మల రాజయ్యలు పాల్గొన్నారు.



### సమ్మక్క సారమ్మ ను దర్శించుకున్న

# పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు





సుల్తానాబాద్ ఫిబ్రవరి 23( ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండల నీరుకుల్లా తొగర్రాయి గ్రామ లొ జరుగుతున్న సమ్మక్క సారలమ్మ వనదేవతలను పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శుక్రవారం దర్శించుకున్నారు ఆయన ఎత్తు బంగారం మొక్కును చెల్లించుకున్నారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ దేవతల అనుగ్రహం ఈ రాష్ట్ర ప్రజల పైన ఉండాలని పాడిపంటలు, ఆయురారోగ్యాలు, సస్యశ్యామలంగా, సుభిక్షంగా ఉండాలని కోరుకున్నానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ మినపల ప్రకాష్ రావు. కమిటీ చైర్మన్ చర్లపల్లి నర్సయ్య గౌడ్ మండల అధ్యక్షుడు చిలుక సతీష్ అంతటి అన్నయ్య గౌడ్ సాయిరి మహేందర్ దామోదర్ రావు శ్రీనివాస్ పొన్నం చంద్రయ్య గౌడ్ కోటగిరి రమేష్ గౌడ్ దుగ్యాల సంతోష్ రావు అబ్బాయి గౌడ్ గడ్డం అనిల్ గౌడ్ తో పాటు కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

# కూరగాయల సాగుతో రైతులకు మంచి ఆదాయం

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**కూరగాయల రైతులు ఎఫ్.పి.ఓ ఏర్పాటు చేస్తే మరింత లాభాలు పొందవచ్చు**
**ఆధునిక సాగు పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు విస్తృత అవగాహన**
**జూలపల్లి మండల కేంద్రంలో కూరగాయల సాగును క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులతో సమావేశమైన జిల్లా కలెక్టర్**





పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజా జ్యోతి), ఫిబ్రవరి– 23: కూరగాయల సాగుతో రైతులకు మంచి ఆదాయం వస్తుందని, రైతులు సంఘటితంగా ఉంటే మరిన్ని లాభాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జూలపల్లి మండల కేంద్రంలో ఉన్న కూరగాయల సాగును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జూలపల్లి మండల కేంద్రంలో కూరగాయల సాగు చేస్తున్న మల్లేశం, తిరుపతిరెడ్డి అనే రైతుల పొలాలను పరిశీలించిన కలెక్టర్ కూరగాయల సాగులో వస్తున్న లాభం, పెట్టుబడి, పండిస్తున్న పంట ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. మల్లేశం అనే రైతు తన పది ఎకరాలలో డ్రిప్ ఏర్పాటు చేసుకున్నానని, టమాట, దొండ క్యాబేజీ, బీరకాయ, సొరకాయ, క్యాలీఫ్లవర్ మొదలగు కూరగాయలను పండించడం వల్ల మంచి లాభాలు వస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జూలపల్లి మండల కేంద్రంలో కూరగాయల సాగు అధికంగా జరుగుతుందని, రైతులు మంచి లాభాలు పొందుతున్నారని, ఇది చాలా ప్రశంసనీయ మని అన్నారు. ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించేందుకు వ్యవసాయ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. కూరగాయలు సాగు చేసే రైతులు సంఘటితంగా ఉంటే మరిన్ని లాభాలు పొందే అవకాశం ఉందని, రైతులు పండించిన పంటను సకాలంలో మార్కెట్లో విక్రయించ గలిగితే రైతులతో పాటు, వినియోగదారుడికి లాభం చేకూరుతుందని అన్నారు . కూరగాయలు సాగు చేసే రైతులు అందరూ కలిసి ఎఫ్.పి.ఓ. ఏర్పాటు చేసుకోవాలని, సదరు ఎఫ్.పి.ఓ ద్వారా గోడౌన్, కోల్డ్ స్టోరేజ్ లను నాబార్డ్ వారి సహకారంతో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని దీనివల్ల కూరగాయలకు మంచి ధర లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. మల్లేశం అనే రైతు కుమారుడు సాయిరాం ఎమ్మెస్సీ అగ్రికల్చర్ చేసి తండ్రికి వ్యవసాయంలో సహాయం చేస్తున్నారని తెలుసుకున్న కలెక్టర్ అతనిని అభినందించారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను రైతులకు విస్తృతంగా ప్రచారం చేయాలని, తక్కువ పెట్టుబడితో మంచి లాభాలు అందే విధంగా సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. రైతులకు కూరగాయల సాగులో అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు, సలహాలు అందించేందుకు వ్యవసాయ విస్తరణ అధికారులు ఎల్లప్పుడూ సన్నద్ధంగా ఉంటారని, వారి సేవలు సంపూర్ణంగా వినియోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులకు అందే డ్రిప్ సబ్సిడీ, విత్తనాల సబ్సిడీ త్వరగా అందే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్మోహన్ రెడ్డి, జూలపల్లి వ్యవసాయ అధికారి ప్రత్యూష, వ్యవసాయ విస్తరణ అధికారులు కిరణ్మయి, శ్రీవాణి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడులు మానుకోకుంటే ప్రతి దాడులు తప్పవు

**జర్నలిస్ట్ శంకర్ పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి**
**వారిని చట్టపరంగా శిక్షించాలని డిమాండ్.**
**సీనియర్ జర్నలిస్ట్ ప్రభాకర్**

జమ్మికుంట, ఫిబ్రవరి23( ప్రజా జ్యోతి): న్యూస్ లైన్ తెలంగాణం దినపత్రిక సీఈవో & ఎడిటర్ జర్నలిస్ట్ శంకర్ పై హైదరాబాద్ ఎల్బీనగర్ లోని తన కార్యాలయం ముందు రాత్రి గుర్తుతెలువని దుండగులు విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరచడాన్ని సీనియర్ జర్నలిస్ట్ అంబాల ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు..ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ న్యూస్ లైన్ యూట్యూబ్ ఛానల్ లో మార్నింగ్ న్యూస్ లో వివిధ పత్రికలు రాసిన వార్తలను ఆధారంగా వార్తలు వివరించే జర్నలిస్ట్ శంకర్ కార్యాలయం ముందు విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరచడం బాధాకరం అని అన్నారు.నిజాన్ని నిర్భయంగా ప్రచురితం చేస్తూ ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నటువంటి జర్నలిస్టులపై దాడులు చేయడం హేయమైన చర్య అని, ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా మీడియాలో పనిచేస్తున్నటువంటి జర్నలిస్టులపై వారి కార్యాలయాల పై దాడుల తీవ్రంగా ఖండించారు. పార్టీలు వారి ప్రభుత్వాలు ఏదైనాప్పటికీ పత్రిక మీడియా స్వేచ్ఛను కాపాడవలసిన బాధ్యత పాలించే ప్రభుత్వానిదేనని అన్నారు.గతంలో ఇదేవిధంగా యూ న్యూస్ యూ ట్యూబ్ చానెల్ ద్వారా మార్నింగ్ న్యూస్ వివిధ పత్రికలలో వచ్చిన వార్తలను విశ్లేషణ చేస్తున్న జర్నలిస్ట్ ప్రవీణ్ పై కూడా ఇదే విధంగా గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపరచిన విషయం మరువక ముందే న్యూస్ లైన్ & తెలంగాణం అనే సి ఈ ఓ జర్నలిస్ట్ శంకర్ పై దాడి



చేయడాన్ని తీవ్రంగా సీనియర్ జర్నలిస్ట్ ప్రభకర్ మండి పడ్డారు.ప్రజా సమస్యలపై నిరంతరం ప్రభుత్వాలకు తెలియజేసే విధంగా విశ్లేషణాత్మకంగా తమ చానల్లో, పత్రికలలో వ్యతిరేకంగా వివరిస్తే చట్టాలు ఉన్నాయని, చట్టాలు చేసే పని గుండాల రూపంలో, రౌడీల రూపంలో దాడులు చేయడం ప్రభుత్వాలకు శ్రేయస్కరం కాదని, ఏదైనా ప్రభుత్వ వ్యతిరేకంగా ప్రచురిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలి తప్ప ఇలాంటి దుర్మార్గమైన దాడులు చేయకూడదని హెచ్చరించారు.దాడులకు పాల్పడిన గుండాలు రౌడీలు ఎంతటి వారైనా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు...దాడికి గురైన జర్నలిస్ట్ శంకర్ త్వరగా కోలుకోవాలని వారికి అండగా అన్ని జర్నలిస్టు సంఘాలు మద్దతుగా నిలవాలని కోరారు.

# బీజేపీ విజయ సంకల్ప యాత్ర ఎందుకు?

**కనీస మద్దతు ధర చట్టం అమలు చేయనందుకా?**
**పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) : బీజేపీ విజయ సంకల్ప యాత్ర ఎందుకు చేస్తోందని, రైతులకు కనీస మద్దతు ధర చట్టం అమలు చేయనందుకా..? అని కరీంనగర్ ఉమ్మడి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఉపాధి హామీ పథకానికి నిధుల కేటాయింపు 73 వేల కోట్ల నుండి 60 వేల కోట్లకు తగ్గించినందుకా.. పెట్రోల్ డీజిల్ ధరలు పెంచినందుకా.. నిత్యావసర ధరల పెరుగుదలకు బీజేపీ పాలన విధానమే కారణంమని అన్నారు. చరణ్ సింగ్, స్వామినాథన్ ఆలోచనలు అమలు చేయాలని, యూపీఏ పాలనలో కూలీలకు ఉపాధి కల్పించేందుకు ఉపాధి హామీ చట్టం తెచ్చి, వ్యవసాయ ఉత్పత్తులను కనీస మద్దతు ధర కల్పించామని అన్నారు. కాగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే మృతిపై ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి సంతాపం తెలిపారు. అదే విధంగా దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో కనీస మద్దతు ధర కోసం రైతులు పోరాటం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వ్యవసాయ మార్కెట్లకు సంబంధం లేకుండా ఎక్కడైనా అమ్ముకోవచ్చు అంటూ మూడు నల్ల చట్టాలు చేశారని, వ్యవసాయ మార్కెట్లలో మాత్రమే మద్దతు ధర లభిస్తుందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను మద్దతు ధరకు కల్పించకుండా కేంద్ర ప్రభుత్వం బాధ్యత విస్మరించిందన్నారు. దేశం రైతుల కోసం ఉందా.. పెట్టుబడి దారుల కోసం ఉందా చెప్పాలని నిలదీశారు. ఏడాది కాలం ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు పోరాటం చేస్తే నల్ల చట్టాల అమలు మాత్రమే నిలిపి వేశారని, కనీస మద్దతు ధరకు చట్టబద్దత కల్పించలేదన్నారు. అసలు విజయ సంకల్ప యాత్ర ఎందుకు అని, పెట్టుబడి దారీ వర్గాలకు మినహా ఏ బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేయలేదని విమర్శించారు. రైతులకు రుణమాఫీ చేస్తే సోమరిపోతు అయితరని బీజేపీ అనడంపై ఎమ్మెల్సీ ఆగ్రహం వ్యక్తం చేశారు. బడా వ్యాపారులు ఎన్పీఏ అకౌంట్ కు మాఫీ చేస్తే సోమరిపోతులు కారా అని ప్రశ్నించారు. చరణ్ సింగ్ కు భారత్ రత్న ప్రకటించడం రైతుకు ఇచ్చిన గౌరవం అన్నారు. రైతులను రుణ విముక్తి చేసెందుకు చౌదరి చరణ్ సింగ్ కృషి చేశారని అన్నారు. చరణ్ సింగ్ ఆలోచన విధానం అమలు చేయడంలో మాత్రం బీజేపీకి చిత్తశుద్ధి లేదన్నారు. ఆహార పంటల ఉత్పత్తి, కనీస మద్దతు ధర ఇవ్వలేక రైతులను ఇబ్బంది పెడుతుందని విమర్శించారు. ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.






## ఆదర్శనగర్ బాధితులకు గృహోపకరణాల అందజేత

కరీంనగర్, ఫిబ్రవరి 23, (ప్రజాజ్యోతి): కరీంనగర్ పట్టణంలోని ఆదర్శ్ నగర్ లో రెనీ హస్పిటల్ ప్రక్కన 20వ తేదీ అగ్ని ప్రమాదం జరిగి దాదాపు 17 పూరిళ్లు మంటల్లో కాలిపోయాయి. ఈ సందర్భంగా ఘటన స్థలాన్ని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించి, ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని అన్నారు. ఈ మేరకు బాధితులకు కావాల్సిన సామాగ్రి అందజేయాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు నడిపెల్లి అశోక్ రావుకి, అంజన్ కుమార్ కి ఆదేశించారు. కాగా పొన్నం ఆదేశం మేరకు బాధితులకు లక్ష రూపాయలు విలువచేసే స్టీల్ రేకులను మాజీ కార్పొరేటర్ నడిపెల్లి అశోక్ రావు, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ తో కలిసి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ భువనగిరి శ్రీనివాస్ హాజరై రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడానికి మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సరిళ్ళ ప్రసాద్, అడ్వకేట్ కొమురయ్య, గౌరీశెట్టి రాంబాబు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**శివసేన రెడ్డికి ఎంపీ టికెట్ ఇవ్వకపోతే..**

## రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తాం

**IYC రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిప్పారపు సంపత్**



జమ్మికుంట, ఫిబ్రవరి23( ప్రజా జ్యోతి): ఈరోజు హైదరాబాద్ బషీరాబాద్ ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశంలో ఐవైసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిప్పారపు సంపత్ మాట్లాడుతూ రాష్ట్ర యువజన అధ్యక్షులు శివసేన రెడ్డి కీ ఎంపీ టికెట్ ఇవ్వకుంటే రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తామని విలేకరుల సమావేశంలో హెచ్చరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో 12 లక్షల సభ్యత్వం చేయించిన ఘనత శివసేన రెడ్డి అన్నకేదక్కుతుందని దొరల పాలన నుండి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నామంటే ఈ ఘనత కాంగ్రెస్ పార్టీ యువత తోనే సాధ్యమైందని ఆయన అన్నారు రాష్ట్రంలో యువతకు ఒక టికెట్ కూడా ప్రాధాన్యం ఇవ్వకపోతే రేవంత్ రెడ్డి ప్రయాణం ఎటు జరుగుతుందో యువతకు ప్రశ్నార్థకంగా మారుతుందని రేవంత్ రెడ్డి గారు ఈ విషయంలో యువత పట్ల పూర్తిగా చొరవ తీసుకొని శివసేన అన్నకు ఎంపీ టికెట్ ఇవ్వాలని కోరుతున్నాం ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి యూత్ కాంగ్రెస్ ప్రధాన పాత్ర పోషించింది గత పది సంవత్సరాలు అనేక లాటి దెబ్బలు జైలు జీవితాలు గడిపిన ఘనత యువతకే చెందుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల యువకులు చల్లూరి రాహుల్ కదిరే రమేష్ తదితరులు పాల్గొన్నారు

## తహశీల్దార్లతో కలెక్టర్ సమావేశం

సిరిసిల్ల, ఫిబ్రవరి 23, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తహశీల్దార్లతో శుక్రవారం కలెక్టర్ అనురాగ్ జయంతి సమావేశమయ్యారు. ఓటరు జాబితా, పెండింగ్ కోర్టు కేసులు, మీ సేవ అప్లికేషన్స్, ప్రభుత్వ భూముల పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో తహసీల్దార్లతో కలెక్టర్ శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఓటరు జాబితాలో డబుల్, చనిపోయిన వారి ఓటు ఉండకూడదని స్పష్టం చేశారు. ఓటు హక్కు తొలగింపు పై సమాచారం ఉండాలని, జాబితాలో మరోసారి చూసుకోవాలని సూచించారు.





## ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఫిబ్రవరి -23: జిల్లాలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. శుక్రవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ దంపతులు అంతర్గాం మండలం గోలివాడ, గోదావరిఖనిలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరను సందర్శించి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, తల్లుల చల్లని దీవెనలు భక్తులందరిపై ఉండాలని, జిల్లా ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో జాతరలు నిర్వహిస్తారని, జిల్లాలో గోదావరిఖని జనగామ, అంతర్గాం మండలంలోని గోలివాడ సమ్మక్క సారలమ్మ జాతరలో పాల్గొనడం సంతోషంగా ఉందని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామని ఆయన తెలిపారు. అనంతరం జాతర నిర్వహణ కమిటీ సభ్యులు అదనపు కలెక్టర్ దంపతులకు శాలువాతో సత్కరించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత దేవాదాయ, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వగ్రామంలో సమ్మక్క సారలమ్మ దర్శించుకున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



వీణవంక ( ప్రజాజ్యోతి ఫిబ్రవరి 23) వీణవంక మండలంలో జరుగుతున్న సమ్మక్క- సారలమ్మల జాతరలో భాగంగా, శుక్రవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్వగ్రామం కాగా, ఆనందోత్సవాల నడుమ, కుటుంబ సమేతంగా, వనదేవతలైన సమ్మక్క-సారలమ్మ ను దర్శించుకుని, ఎత్తు బంగారం సమర్పిస్తూ, టెంకాయలు కొడుతూ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ హుజురాబాద్ నియోజకవర్గం లో ని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, సిరిసంపదలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని సమ్మక్క -సారలమ్మలను ప్రార్థించామన్నారు. కెసిఆర్ హయాంలో 10 సంవత్సరాల కాలంలో తెలంగాణ గణనీయంగా అభివృద్ధి చెందిందని, ముఖ్యంగా రైతు సోదరులకు అక్కున చేర్చుకున్న బిఆర్ఎస్ అని ప్రభుత్వం, కచ్చితంగా రైతు సంక్షేమానికి, పేద ప్రజల సంక్షేమానికి బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ నాయకత్వంలో మరింత ముందుకు వెళ్తుందన్నారు. ఈ దర్శన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో పాటుగా, వారి కుటుంబ సభ్యులు, టిఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు అను మల్ల చంద్రమౌళి

కొత్తపెల్లి/ ఫిబ్రవరి 23 ,(ప్రజా జ్యోతి ) తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో నిరుద్యోగులు నోటిఫికేషన్ల గురించి ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని తక్షణమే పెద్ద ఎత్తున నోటిఫికేషన్లను విడుదల చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో అనేక రకాలైన హామీలను విద్యార్థులు నిరుద్యోగ యువతకు ఇచ్చిందని తక్షణమే వాటిని నెరవేర్చి ప్రభుత్వం హితవు పలికారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

# టీబీ రహిత గ్రామ పంచాయతీల తనిఖీ

**వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.ప్రమోద్ కుమార్**



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి -23: టీబీ రహిత గ్రామ పంచాయతీల అవార్డుల పంపిణీ కోసం సదరు గ్రామాలను తనిఖీ చేస్తున్నామని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ పి.హెచ్.సి. కమాన్ పూర్ పరిదిలోని సిద్దిపల్లి గ్రామాన్ని సందర్శించి టి.బి. రహిత గ్రామపంచాయతీ సర్టిఫికేషన్ కు కావలసిన మార్గ దర్శకాల ప్రకారం ఎంపిక కోసం తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, క్షయ వ్యాధిని నిర్మూలించుటకు ప్రభుత్వం వివిధ నిర్మూలన కార్యక్రమాలను చెపడుతూ, ప్రోత్సాహకాలను అందిస్తున్నదని, ఇందులో బాగంగా టి.బి. నిర్మూలన కార్యక్రమాలను చేపట్టి, అమలు చేసిన గ్రామాలలో టి.బి. కేసులు నమోదు కాని గ్రామాలను టి.బి. రహిత గ్రామ పంచాయతీలుగా గుర్తించడం జరుగుతుందని అన్నారు. గ్రామ పంచాయతీలో క్షయ వ్యాది నిర్మూలన కార్యక్రమములు జరిగినవా, లేదా ఆ గ్రామాలలో క్షయ వ్యాది కేసులు నమోదు కాని విషయంపై తనిఖీలు నిర్వహించి, ఎంపిక అయినచో ఆ గ్రామ పంచాయతికి ప్రపంచ క్షయ వ్యాది నిర్మూలన దినోత్సవం రోజున జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా టి.బి. రహిత గ్రామ పంచాయతీ గా సర్టిఫికేట్ (ప్రశాంస పత్రం) మహాత్మాగాంధీ విగ్రహాన్ని (బంగారం, వెండి, కాంస్యం) బహుకరించి ప్రోత్సాహిస్తారని డిఎంహెచ్ఓ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో (11) గ్రామ పంచాయతీలను టీబీ రహిత గ్రామాలుగా ఎన్నిక చేయడం జరిగిందని , ఫిబ్రవరి 22న పి.హెచ్.సి.కొలనూర్ పరిదిలోని ఎల్లయ్యపల్లి, ఉప్పరపల్లి గ్రామాలు తనిఖీ చేసామని, మిగిలిన టి.బి. రహిత గ్రామ పంచాయతీలను కూడా తనిఖీ చేస్తామని, జిల్లాలోని ఇతర గ్రామపంచాయతీలు కూడా ఈ గ్రామ పంచాయతీలను ఆదర్శంగా తీసుకొని వివిధ క్షయ వ్యాది నిర్మూలన కార్యక్రమాలు చేపట్టి టి.బి. రహీత గ్రామాలుగా వచ్చే సంవత్సరంలో గుర్తింపు పొందుటకు కృషి చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబి ప్రోగ్రాం అధికారి డా.కె.వి.సుధాకర్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుంభమేళాను తలపించిన జాతర ప్రాంగణాలు

**పోతిరెడ్డిపల్లి, చల్లూరు, కోర్కల్, గంగారం ప్రాంగణాలలో భక్తుల రద్దీ..**

వీణవంక (ప్రజాజ్యోతి ఫిబ్రవరి 23) కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలో సమ్మక్క- సారలమ్మల జాతర నిర్వహణ, వీణవంక, చల్లూరు, కోర్కల్, పోతిరెడ్డిపల్లి, గంగారం గ్రామాలలో శుక్రవారం 26 గ్రామాలలో భక్తుల సందడి నెలకొంది. రెండేళ్లకు ఒకసారి వచ్చే వన దేవతల జాతరలో ఎత్తు బంగారాలు, కోడి పిల్లలను, గొర్రె పిల్లలను, మేక పిల్లలను, తలనీలాలను సమర్పిస్తూ, ఆనందంగా దగ్గరలో జరిగే జాతర ఉత్సవాలలో పాల్గొని టెంకాయలు కొడుతూ , హుండీలో డబ్బులు సమర్పిస్తూ, పూజ పూజలు అనుగ్రహం పొందుతూ, అడవిదేవతల ఆశీర్వాదం పొందారు. గ్రామ గ్రామాన సమ్మక్క- సారలమ్మ పండుగ వాతావరణం నెలకొంది. వీణవంక మండల కేంద్రంలో పాడి రామకృష్ణారెడ్డి, పాడి రాజిరెడ్డి, పాడి ఉదయ నందన్ రెడ్డి, చల్లూరు గ్రామంలో గడ్డం కుమారస్వామి, కోర్కల్ గ్రామంలో కర్ర వినయ్ రెడ్డి, కర్ర హరిన్ రెడ్డి, అదే గ్రామంలో మరో చోట జాతర నిర్వహణ మర్రి స్వామి ఆధ్వర్యంలో, పోతిరెడ్డిపల్లి గ్రామంలో పరిపాటి వేణుగోపాల్ రెడ్డి,పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జాతర జరుగుతుంది. మినీ మేడారంగా ప్రసిద్ధిగాంచిన సమ్మక్క సారలమ్మ జాతర అంగరంగ వైభవంగా జరగగా, భక్తుల రాకతో ఆలయ ప్రాంగణంలో కిరిసిపోయింది. బస్టాండ్ నుండి ఆలయ ప్రాంగణం వరకు భక్తుల రద్దీతో వాహనాలు స్తంభించిపోయాయి. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన వాహనాల రద్దీ, సాయంత్రం ఏడు గంటల వరకు జన ప్రవాహంతో కుంభమేళను తలపించింది. అశేష భక్త జనానికి కావాల్సిన ఏర్పాట్లు సమకూర్తు, జాతర చైర్మన్ పాడి ఉదయ్ రెడ్డి, దేవదయ శాఖ అధికారులతో నిత్యం పర్యవేక్షిస్తూ, పోలీసు అధికారుల సహాయ సహకారాలతో , భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వాలంటీర్ల సేవలను, పోలీస్ సిబ్బంది సేవలను, వైద్య సిబ్బంది సేవలను, భక్తుల సేవలను వినియోగించుకున్నారు.



# శ్రీ సమ్మక్క సారలమ్మలని దర్శించుకున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సతీమణి

**వనదేవతల ఆశీస్సులతో ప్రజలు క్షేమంగా ఉండాలి**

**వెంకటేశ్వర స్వామి కళ్యాణం తిలకించిన శాలిని రెడ్డి**

**మొక్కులు చెల్లించిన పాడి శాలిని రెడ్డి**





జమ్మికుంట, ఫిబ్రవరి23( ప్రజా జ్యోతి): సమ్మక్క సారలమ్మల ఆశీర్వాదంతో రాబోయే రోజుల్లో సమృద్ధిగా వర్షాలు పడి పాడిపంటలతో, పిల్లాపాపలతో హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సతీమణి పాడి శాలిని రెడ్డి మొక్కులు చెల్లించారు.. హుజరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కేశవాపురం సమ్మక్క సారలమ్మ జాతర తో పాటు,కమలాపూర్ మండలంలో మర్రిపెల్లిగూడెం,కన్నూర్, ఇల్లందకుంట మండలంలోని మల్యాల - వాగొడ్డు రామన్నపల్లి లోని శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర లో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు నియోజకవర్గంలోని సమ్మక్క సారలమ్మల జాతరలో అన్ని దర్శించుకుని నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి కష్టాలు రాకుండా వనదేవతల ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు అనంతరం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ దగ్గరలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరై వేంకటేశ్వరస్వామి కల్యాణం తిలకించారు.. స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమాలలో వారి వెంట బిఆర్ఎస్ నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు..



## సమ్మక్క సారళమ్మను దర్శించుకున్న సింగరేణి ఆర్జీవన్ జీఎం

గోదావరిఖని, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) గోదావరి నది సమీపంలోని సమ్మక్క సారలమ్మ ను సింగరేణి ఆర్జి-1 జియం చింతల శ్రీనివాసు సతీసమేతంగా దర్శించుకున్నారు. అమ్మవార్లను కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవార్లకు మొక్కులు, ముడుపులు చెల్లించారు. ఈ సందర్భంగా జియం మాట్లడుతూ సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణంలో భక్తులకు తాగునీటి సౌకర్యం, ప్రత్యేక బ్యారికేడ్స్, విద్యుత్తు సౌకర్యం, స్నాన ఘట్టాలు, పరిసర ఆలయ ప్రాంగణమంతయు లైటింగ్ తదితర ఏర్పాట్లు చేశామన్నారు. అమ్మవారి సేవలో ఆర్ జి 1 ఏరియా లోని ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండా లని, ఆర్ జి1 కు నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని వేడుకున్నట్లు తెలిపారు.అనంతరం కార్పోరేటర్ జనగామ కవిత, సమ్మక్క సారక్క ఆలయ కమిటీ సభ్యులు జీఎంను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యస్.అండ్.పిసి సెక్యూరిటి జూనియర్ ఇన్స్ పెక్టర్స్ శ్రీనివాస్, ఉమేష్ పాల్గొన్నారు.



## శ్రీధర్ బాబు కృషితో గ్రామాల అభివృద్ధి

**ఎంపీపీ కొండ శంకర్**

మంథని టౌన్, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) : ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కృషి వళ్ళనే మంథని నియోజకవర్గం లోని గ్రామాలు అభివృద్ధి చెందుతాయని మంథని ఎంపీపీ కొండా శంకర్ అన్నారు. మంథని మండలం చిల్లపల్లి గ్రామం లో శుక్రవారం 20 లక్షల నిధులతో నిర్మించనున్న సి సి రోడ్డు నిర్మాణ పనులు ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రభుత్వమన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే కాంగ్రెస్ ఎజెండా అని శ్రీధర్ బాబు కృషి వల్ల నియోజకవర్గంలోని గ్రామాలన్నీ అభివృద్ధి చెందుతాయన్నారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు చిత్ర ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గుమ్మడి సత్యవతి రాజయ్య, పూదరి లక్ష్మీ లచ్చయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు ఆరె సతీష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉడుత పోచం, వేల్పుల రాజయ్య, ఆరె బీరయ్య, గుమ్మడి రాజయ్య,ఆరె పర్వతాలు, బండారు రాములు, ఆరె కుమార్, ఆరె సాయికుమార్, పేల్పుల నరేష్, కొంగండి సతీష్, కొంగండి మోహన్, కాలి కిషోర్, శేఖర్ గౌడ్, ఉమ్మల రాజయ్యలు పాల్గొన్నారు.

## మేడిపల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పి ఉమామహేశ్వరరావు



మెడిపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి) : మేడిపల్లి మండలంలో పోలీస్ స్టేషన్ ను శుక్రవారం మెట్ పల్లి డిఎస్పి ఉమామహేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ రికార్డ్స్ లను పరిసరాలను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బాధితులకు తగు న్యాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ తో కోరుట్ల సీఐ ప్రవీణ్ ,మేడిపల్లి ఎస్ ఐ శ్యాం రాజ్ తో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థులకు ప్యాడ్లు, పుస్తకాల పంపిణీ



మల్లాపూర్ ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి) : మల్లాపూర్ మండలంలోని అడవిరేగుంట గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల లో శుక్రవారం 10 తరగతి & 9 తరగతి విద్యార్థులకు పరీక్షకు సంబంధించిన స్టేషనరీ పరీక్ష ప్యాడ్లు, పుస్తకాలను గ్రామ మాజీ సర్పంచ్ రంగు రామా గౌడ్ కుమారులు సత్యనారాయణ గౌడ్, సురేష్ గౌడ్ లు ఉపాధ్యాయులకు అందించి వారి ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి) : శ్రీ సత్యసాయి సేవా సంస్థలు ,తెలంగాణ ఆధ్వర్యంలో సూచించబడిన రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలు 2023 లో భాగంగా శ్రీ సత్యసాయి సేవా సంస్థలు ,జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో జిల్లాలో గల అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలు , కళాశాలలలో వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. కాలమును వృధా చేసిన జీవితమును వృధా చేసినట్లే అనే అంశంపై పాఠశాల స్థాయిలోని ,8వ,9వ,10వ విద్యార్థులకు ఇంగ్లీష్, తెలుగు మీడియంలో వ్యాసరచన పోటీలను తేదీ: 13-09-2023 న నిర్వహించడం జరిగింది. భూతలమును సురక్షితంగా ఉంచుటకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా ఒక్క చెట్టును నాటవలెను అనే అంశంపై జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు ఇంగ్లీష్ , తెలుగు మీడియంలో వ్యాసరచన పోటీలను తేదీ: 15-09-2023 రోజున నిర్వహించడం జరిగింది. మొత్తం జిల్లా నుండి పాఠశాల స్థాయిలో 3772 మంది విద్యార్థులు, కళాశాల స్థాయిలో 1927 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. పై వ్యాసరచన పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు పాఠశాల స్థాయి, కళాశాల స్థాయిల నుండి మీడియం ప్రకారము జిల్లా స్థాయి, మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులు పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ తో పాటు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమాన్ని మన మెట్ పల్లి ఆర్డీఓ ఎన్. శ్రీనివాస్ చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా పాఠశాల మ కళాశాల స్థాయిలలో ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులు పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించడం జరిగింది. జిల్లాస్థాయి మండల స్థాయిలో మీడియం వారిగా ప్రథమ ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థుల వివరాలు..షీట్ పోస్ట్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు ఆర్ వెలయేశ్వర్, జిల్లా సేవాదళ్ ఇన్చార్జి వాసాల శేషశయన , జిల్లా బాలవికాస్ ఇన్చార్జ్ వాసాల శరత్ చంద్ర, , జిల్లా ఆధ్యాత్మిక విభాగం ఇంచార్జ్ ఎన్. లక్ష్మణ్ గౌడ్ , జిల్లా ఆధ్యాత్మిక మహిళా విభాగం ఇన్చార్జి ఆర్. పావని, జిల్లా యువజన విభాగం ఇన్చార్జి వి. ఉమా రాణి , శ్రీ సత్య సాయి సేవా సమితి మెట్ పల్లి కన్వీనర్ బి .శ్రీనివాస్ , శ్రీ సత్య సాయి సేవ సమితి మెట్ పల్లి బాలవికాస్ ఇంచార్జ్ వి హర్షిని లతో పాటు తదితరులు, పాల్గొన్నారు.



# అక్రమ కేసులు ఎత్తివేయాలి



వీణవంక (ప్రజాజ్యోతి ఫిబ్రవరి 23) వీణవంక మండల కేంద్రంలో రవాణా మరియు బిసి శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ కి వినతి పత్రం అందజేసిన పిడిఎస్యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఈ సందర్భంగా పిడిఎస్యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ మాట్లాడుతూ వీణవంక మండల కేంద్రానికి చెందిన బిసి మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ను హుజురాబాద్ నుండి వీణవంక మండల కేంద్రానికి తరలించాలి పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి విద్యార్థులు ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే ప్రయాణికుల దృశ్య బస్సుల సంఖ్యను పెంచి సమస్యలను పరిష్కరించాలి కిరాయి భవనాలలో నడుస్తున్న గురుకులాలు మరియు వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలి వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు బీసీ బహుజన విద్యార్థి నాయకుల పైన మోపిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి కరీంనగర్ జిల్లా చింతకుంట లో సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో విద్యార్థి చనిపోవడం జరిగింది వెంటనే వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు మరియు బహుజన విద్యార్థి నాయకులు అందరూ కూడా చనిపోయిన విద్యార్థికి న్యాయం కోసం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ముందు 15 నిమిషాలు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం మా అందరి పైన 143, 341,188,290 సెక్షన్ కింద కరీంనగర్ టూ టౌన్ పిఎస్ లో నమోదు అయినవి వెంటనే దీనిపైన మంత్రి స్పందించి కేసులను ఎత్తివేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు వీణ వంక మండల అధ్యక్షులు అంగిడి దేవేందర్ అరుణ్ జమ్మి కుంట మండల నాయకులు అర్జున్ సందీప్ తదితరులు పాల్గొన్నారు

# సంతు సేవాలాల్ ఆశయసాధనకు పాటుపడాలి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

సిరిసిల్ల, ఫిబ్రవరి 23, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 9వ వార్డ్ పెద్దూర్ లో నిర్వహించిన సంతు సేవాలాల్ 285 జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కోసం సంతు సేవాలాల్ మహారాజ్ ఎంతో కృషి చేశారన్నారు. సమాజంలో ఒక ఆధ్యాత్మిక వేత్తగా, సాంఘిక దురాచారాలు రూపుమాపేందుకు అలుపెరుగని పోరాటం చేశారన్నారు. బ్రిటిష్ పరిపాలనపై పోరాటం చేస్తూ దేశ స్వతంత్రానికి తన వంతు పాత్ర పోషించారని పేర్కొన్నారు. గిరిజన జాతికి మార్గదర్శిగా జాతి కోసం సేవ చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. మత్తుపదార్థాలకు దూరంగా ఉంటూ, మంచి నడవడికలో నడవాలని బోధించారని గుర్తు చేశారు. సంతు సేవాలాల్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషకరమైన విషయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. ఆయన ఆలోచన విధానాన్ని స్వీకరించి, వారి అడుగుజాడల్లో ముందుకు నడవాలని పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధి విషయంలో ఇలాంటి అపోహలు పెట్టుకోవద్దని గిరిజనులకు పోడు భూములకు పట్టాల విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ ఉత్సవాలలో సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ జిందం కళ చక్రపాణి, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల ఆర్డీవో, కౌన్సిలర్ లు భూక్య రెడ్డి నాయక్, లింగంపల్లి సత్యనారాయణ, జడ్పిటిసి కళావతి, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ప్రవేశం కొరకు దరఖాస్తులు సమర్పించాలి

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఫిబ్రవరి -23: 2024-25 విద్యా సంవత్సరంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ఒకటో తరగతి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశం కొరకు షెడ్యూల్డ్ కులాల బాల, బాలికలు ఆసక్తి గలవారు తమ దరఖాస్తులు మార్చి 11 లోపు సమర్పించాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగైలేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాకు రెండు సీట్లు కేటాయించడం జరిగిందని, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ఒకటో తరగతి ప్రవేశం కొరకు 2017 జూన్ 1 నుండి 2018 మే 31 మధ్య జన్మించి ఉండాలని, తల్లిదండ్రులు వార్షిక ఆధాయం గ్రామీణ ప్రాంతాల వారికి ఒకటిన్నర లక్షలు, పట్టణ ప్రాంతాల వారికి రెండు లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి గల వారు పుట్టిన తేది, ఆధాయం, కుల ధ్రువపత్రాలు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, జిరాక్స్ పత్రాలను గెజిటెడ్ అధికారిచే ధ్రువీకరించి ధరఖాస్తుకు జతపర్చి ధరఖాస్తు ఫారాలు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో మార్చి 11 సాయంత్రం 5 గంటల్లోపు ధరఖాస్తులు సమర్పించాలని , మార్చి 15న మద్యాహ్నం 2 గంటలకు కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో లాటరీ ద్వారా విద్యార్థులను ఎంపిక చేయనునట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగైలేశ్వర్ ఆ ప్రకటనలో తెలిపారు..



## గీత కార్మికులకు ప్రభుత్వం చేయూతనివ్వాలి

**సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రంగురామ గౌడ్.**



మల్లాపూర్ ఫిబ్రవరి 23,(ప్రజాజ్యోతి): గీత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉండి చేయుత నివ్వాలని సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రంగురామా గౌడ్ అన్నారు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని గీత కార్మికులు తాటి ఈత వనాలను పెంచుకోవడానికి ప్రతి గ్రామంలో 5 ఎకరాలు కేటాయిస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ దాన్ని అమలు చేయలేదు కొత్తగ వచ్చిన ప్రజా ప్రభుత్వం గీతా కార్మికుల జీవనోపాధిని దృష్టిలో పెట్టుకొని భూమిని కేటాయించడంతోపాటు తాటి ఈత వనాల పెంపకానికి తోడ్పాటు అందించాలన్నారు.అలాగే గీత కార్మికులకు 10 లక్షల వ్యక్తిగత ప్రమాద ఇన్సూరెన్స్ తో పాటు వారికి ఉపాధి మార్గంగా పెంచాలని ఈ సందర్భంగా రంగురామ గౌడ్.ప్రభుత్వాన్ని కోరారు.

## సమ్మక్క సారలమ్మలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి



గన్నేరువరం ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) : న్నేరువరం మండలంలోని మైలారం గ్రామంలో సమ్మక్క సారలమ్మ, వేల్పమ్మలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి , దుడ్డు మల్లేశం , చింతల పెల్లి నరసింహారెడ్డి , ముస్కు కరుణాకర్ రెడ్డి ,మైసంపల్లి తిరుపతి లు శుక్రవారం దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులు విలాసాగరం రామచంద్రం ఈ సందర్భంగా వారికి స్వాగతం పలికారు.అనంతరం అల్లూరి శ్రీనాథ్ రెడ్డి , మొక్కులు చెల్లించుకొని ప్రజలను చల్లంగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో, నాగరాజు, ఐలయ్య ,నూకల సంపత్, పరిపూర్ణ చారి ,వేణు, బుర్ర శ్రీనివాస్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న మండ దిలీప్ గౌడ్ దంపతులు

గన్నేరువరం ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) : గన్నేరువరం మండల కేంద్రంలోని సమ్మక్క సారలమ్మలను హైదరాబాద్ లోని ఇక్రిసాట్ ఉద్యోగి మండ దిలీప్ గౌడ్– అమీన్పూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో అకౌంటెంట్ గా విధులు నిర్వహిస్తున్న మండ దీపిక శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులు బోయిని పోచయ్య స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండ దిలీప్ గౌడ్ –సతీమణి మండ దీపిక, మొక్కులు చెల్లించుకొని గన్నేరువరం మండల ప్రజలను చల్లంగా చూడాలని వేడుకున్నారు. వీరితో పాటు బుర్ర శ్రీకాంత్, మహేష్ ,గౌతమ్ ,అనిల్, కిట్టు లు పాల్గొన్నారు .



# జనసముద్రమైన వనదేవతల జాతర

**జనధారలైన రహదారులు**
**హోరెత్తిన శివసత్తుల పూనకాలు**



శంకరపట్నం, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) కరీంనగర్ జిల్లా, మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండల కేంద్రంలో జరుగుతున్న శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు గురువారం అమ్మవారు కొలువుదీరారు. శుక్రవారం మొక్కుల సమర్పణకు భక్త జనం పోటెత్తారు. అమ్మవార్లకు ఎత్తు బంగారాలతో మొక్కులు చెల్లించారు. జాతరలో సమ్మక్క తల్లి పూనకాలతో శివసత్తులు భక్తులకు వర్తమాన భవిష్య కాల శ్రవణం చేశారు. ఉదయం 6 గంటల నుండి భక్తజన ప్రవాహంతో రహదారులు జనధారలా మారి కిటలాడాయి. ఆలయ ప్రాంగణంలో సో కమిటీ చైర్మన్ గుర్రం స్వామి, సభ్యులు కలిసి భక్తులకు సౌకర్యం కలగకుండా ఏర్పాట్లను నిత్యం పర్యవేక్షించారు. ఆలయ ప్రాంగణానికి వచ్చు రహదారులు రద్దీగా మారి జన సమూహ సమస్య ఏర్పడి రాకపోకలకు ఇబ్బంది కలగడంతో హుజురాబాద్ రూరల్ సిఐ బి. సంతోష్ కుమార్,



కేశవపట్నం ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి జనం వచ్చిపోయే రహదారులను వేరుచేసి రాకపోకలు నిరంతరాయంగా కొనసాగేలా చర్యలు తీసుకున్నారు. ఆలయ సమీపంలో సైదాపూర్ ఎస్సై ఆరోగ్యం, కేశవపట్నం ఏఎస్ఐ సుధాకర్, మల్లారెడ్డిలతో పటిష్ట భద్రతను నిర్వహించారు. జాతరకి సుమారు రెండు లక్షల మంది భక్తులు హాజరై అమ్మవార్లకు మొక్కులు సమర్పించారని, నేడు పౌర్ణమి మరింత జనము తరలివచ్చి భక్తులు మొక్కులు చెల్లిస్తారని, సాయంత్రం అమ్మవారు వన ప్రవేశం చేస్తారని ఆలయ చైర్మన్ గుర్రం స్వామి, ఈవో డివి మారుతీరావులు తెలిపారు.

## కుల సంఘాల భవనాల కోసం ఎంపీ నిధుల నుండి నియోజకవర్గానికి రూ. 70 లక్షల రూపాయలు మంజూరు



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి బిజెపి పార్టీ కార్యాలయంలో శుక్రవారం బిజెపి నాయకులు పత్రికా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కుల సంఘాల భవనాల కోసం ఎంపీ నిధుల నుండి కోరుట్ల నియోజకవర్గానికి 70. లక్షల రూపాయలు మంజూరు చేసిన నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ కు కృతజ్ఞతలు తెలిపారు. కోరుట్ల బిజెపి నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో నాలుగు మండలాలు మెట్ పల్లి, కోరుట్ల పట్టణాలతో కలిపి కుల సంఘాల సంక్షేమం కోసం ఎంపీ ధర్మపురి అరవింద్ తన నిధుల నుండి 70 లక్షలు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుందని దేశంలో సబ్కా సాత్ సబ్కా వికాస్ సబ్కా విశ్వాస్ కేవలం బిజెపితోనే సాధ్యమని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని దేశ ప్రజలు ఔర్ ఏక్ బార్ దేశ ప్రధాని నరేంద్ర మోడీని గెలిపించుకోబోతున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధోనీకేల నవీన్, మండలాల అధ్యక్షులు బింగి వెంకటేష్, లింగారెడ్డి, గోపిడి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు రుద్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**పట్టు వస్త్రాలు, ఒడిబియ్యం సమర్పణ**
**వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు మురికి పూర్ణిమ**



జమ్మికుంట, ఫిబ్రవరి23( ప్రజా జ్యోతి): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని జమ్మికుంటకు చెందిన వాసవి వనిత క్లబ్ వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి సారే పట్టు వస్త్రాలు, ఒడిబియ్యము సమర్పించారు.. ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని లోక కళ్యాణార్ధం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం నిర్వహిస్తున్నారని, దీనిలో భాగంగా వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో సారే పట్టి వస్త్రాలు, ఒడిబియ్యం సమర్పించామని అన్నారు..ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ ప్రధాన కార్యదర్శి యాంసాని భాగ్యలక్ష్మి , కోశాధికారి మాడిశెట్టి రేవతి, కార్య వర్గ సభ్యులు కంభంపాటి సరస్వతి, నూక సంధ్య, దొడ్డ సునీత, వాసవి వనిత క్లబ్ సభ్యులు అందరూ పాల్గొన్నారు.



## వన దేవతలు.. మీరు జన దేవతలు

చిలుకల గుట్టలో మీరు శివంగులు
కాకతీయుల గుండెల్లో ఫిరంగులు
జనం కోసం వీడారు వనం
మేడారం అయ్యింది దేవాలయం
రెండేళ్ళ కోసారి ప్రభంజనం
జనాలు పట్టేను నీరాజనం
జంపన్న వాగు స్నానం
చేసేను పాపవినాశనం
నిలువెత్తు బెల్లం మొక్కులు
తీర్చేను ఎన్నున్నా చిక్కులు
ఎడ్లబండ్ల ప్రయాణాలు
హెలికాప్టర్ల గమ్యాలు
ప్రైవేటు పబ్లిక్ వాహనాల పరుగులు
ఇవన్నీ మీ దీవెనల కోసం కట్టెను బారులు
ఆదివాసీలకే కాదు అందరి దేవతలు మీరు
అందుకు నిదర్శనం
అంతఃరాష్ట్రాల నుండి అశేష భక్తులు కోరే
మీ దర్శనం
కిక్కిరిసే భక్తజనాల తో వేల ఎకరాల నేల
అందుకే అంటారు
ఇది తెలంగాణ కుంభమేళా



రచన
హరినాథ్ రాజు చెన్నమాధవుని
ప్రిన్సిపాల్
కృష్ణవేణి టాలెంట్ స్కూల్
రుద్రంగి

## సమ్మక్క సారలమ్మ మొక్కులు చెల్లించిన ఎమ్మెల్యే



కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 23: కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి పెద్ద రాతుపల్లి మీర్జంపేట్ గ్రామాల్లో గల సమ్మక్క సారలమ్మ దేవతల జాతరలను ఎమ్మెల్యే చింతకుంట విజయరామరావ్ శుక్రవారం రోజున సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. పిల్ల పాపలను చల్లంగా చూడాలని దేవతలను వేడుకున్నారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గా జన వీణ సదయ్య మాజీ జెడ్పిటిసి లంక సదయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మునీర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి మాజీ ఎంపీటీసీ పోచల సదానందం సర్పంచ్ ఆరేల్లి సుజాత రమేష్ ఓరుగంటి కొమురయ్య ఎంపిటిసి జనార్దన్ రెడ్డి మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే లాస్య నందిని మృతికి సంతాపంగా కొవ్వొత్తుల నివాళి



కొడిమ్యాల, ఫిబ్రవరి 23, (ప్రజాజ్యోతి): కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి సంతాపంగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల దళిత సంఘాల నాయకులు కొవ్వుత్తులతో నివాళులర్పించారు.ఆమె మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఎలగుర్తి రవి,సురుగు శ్రీనివాస్,కోలపురం రమేష్, సమల్ల అంజయ్య,గుండు శేఖర్ తదితరులున్నారు.